హైదరాబాద్ వార్త



## గృహలక్ష్మీ లబ్ధిదారుల ఎంపిక యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన గృహలక్ష్మీ లబ్ధిదారుల ఎంపిక యుద్ధ ప్రాతిపదికన త్వరగా పూర్తిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశమందిరంలో వివిధ శాఖల అధికారలతో సమావవేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి త్వరగా లబ్దిదారుల జాబితాను సేకరించాలని సూచించారు. దీనిపై ప్రతి వారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహిస్తున్నారని ఈపథకం ప్రాధాన్యతను గుర్తించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జివో ఎంఎస్‌వో 25 ప్రకారం ఆర్థీదారులు, ఆహార భద్రతాకార్డు, స్థలం భార్యపేరు మీద ఉండాలన్నారు. ఒవేళ ఆర్‌సిరూఫ్ ఉన్నఇళ్లు ఉన్నట్లయితే జివో 59కింద లబ్ధి పొందిన వారు అర్హులు కారని తెలిపారు. అర్హతలు ఉన్నవారు వెంటనే పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఈపథకం క్రింద ఒకొక్కరికి మూడులక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందని మెదటగా బేస్‌వమెంట్ పూర్తి చేస్తే లక్ష, స్లాబ్ పూర్తయితే ఒకలక్ష, ఇళ్లు పూరైన వెంటనే ఒకలక్ష లబ్దిదారుల ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డిఆర్ఓ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ కోచర్ దారుణ హత్య

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : ఓ జిమ్ కోచర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దాడి జరిపి హత్య చేసిన సంఘటన మంగళవారం రాత్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం.. పుప్పాలగూడ కు చెందిన రాహుల్ సింగ్ (25) జిమ్ నేర్పుతుంటాడు. కాగా మంగళవారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో రాజేంద్ర నగర్‌లోని సెలబ్రిటీ జిమ్‌కు వచ్చాడు. జిమ్‌లో వ్యాయా మం పూర్తి చేసుకుని రాహుల్‌సింగ్ జిమ్ సెల్లార్‌లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం కోసం వచ్చాడు. ఒక్కసారిగా గుర్తు తెలియని దుండగులు రాహుల్ సింగ్‌పై దాడి జరపటంతో సంఘటన స్థలం లోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీ సులు సంఘ టన స్థలానికి చేరుకుని మృతి చెందిన రాహుల్ సింగ్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి : పిడమర్తి రవి

కంటోన్మెంట్, ఆగస్టు 29 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం కంటోన్మెంట్ ని యోజకవర్గం మోండా డివిజన్‌లోని లోహియ నగర్‌లో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం అనే నినాదంతో పాదయాత్ర జరిపి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటి కాయల యేసు రత్నం, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# సీట్ల మార్పులంటూ ఊహాగానాలు



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: నియోజక వర్గాల్లో సర్వే నిర్వహిం చేందుకు అధిష్టానం బృందాలను రంగంలోకి దింపింది. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దళిత బంధు, బిసి సాయం, గత ప్రభుత్వంతో నేటి ప్రభుత్వాన్ని పోల్చుతూ అభిప్రాయసేకరణ, విద్యుత్ అంశాలపై ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారు. నియోజకవర్గం లో సిట్టింగ్‌లపై సొంత పార్టీ అసమ్మతి, పార్టీ నేతలు ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే అంశాలను తెలుసుకుంటున్నారు. టికెట్ ప్రకటించినా అభ్యర్థిపై వ్యతిరేకత ఎలాఉంది తదితర వివరాలను సేకరిస్తున్నారు. సెగ్మెంట్లలో అభ్యర్థుల పరిస్థితి, బలాబలాలు, సమస్యలు, పార్టీ పరిస్థితి తదితర విషయాలపై ఈ బృందాలు ఆరా తీసి గులాబీ బాస్‌కు నివేదికలు పంపనున్నాయి. దీంతో ప్రజలు తమ గురించి ఏం చెబుతారు? పార్టీ సర్వే వెనుక అధినేత వ్యూహామేంటి అనే టెన్షన్ అభ్యర్థుల్లో మొదలైంది. 119 నియోజవర్గాలకుగాను 115 మందిని ప్రకటించిన అధినేత అందులో ఏడు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో సిట్టింగ్‌లకు అవకాశం కల్పించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 సెగ్మెంట్లో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మినహా అందరూ సిట్టింగ్‌లకు టికెట్ ఖరారు చేశారు. సర్వే బృందాల నివేదికపైనే ఆయా నియోజకవర్గాలకు ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రజలకు ప్రభుత్వంపై, అభ్యర్థిపై ఉన్న వ్యతిరేక తను ఎన్నికల నాటికి పరిష్కరించాలని అధినేత భావిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న అభవృద్ధి పనులు, పింఛన్లు, రేషన్ తదితర అంశాలపై సైతం దృష్టి సారించనున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అసంతృప్తి తారాస్థాయికి చేరింది. ఉప్పల్, కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి, ముషీరాబాద్, అంబర్‌పేట, శేరిలింగంపల్లి ఇలా పలు నియోజవకర్గాలపై కెసిఆర్ దృష్టిసారించి వివరాలను సేకరిస్తున్నారు.



### బిఆర్ఎస్ అభ్యర్థులకు సర్వే టెన్షన్

బిఆర్ఎస్ అభ్యర్థుల్లో గుబులు మొదలైంది. కెసిఆర్ చల్లనిచూపుతో సీట్లు దక్కించుకున్న అభ్యర్థులకు ఆ ఆనందం నిలిచే అవకాశం కనిపించడం లేదు. సీట్లు ప్రకటించిన రోజు వారి పెదవులపై కనిపించిన చిరునవ్వు స్థానంలో ఇప్పుడు వారి ముఖాలు ఆందోళనతో కనిపిస్తున్నాయి. ఎన్నికల నోటిఫకేషన్ వచ్చిన తర్వాత నామినేషన్‌కు ముందు పార్టీ బీఫాం ఇస్తుందా? లేదంటే జేజారుతుందా అనే ఆందోళన అభ్యర్థుల్లో మొదలైంది. కెసిఆర్ ప్రకటించిన జాబితాలో కొన్ని మార్పు చేర్పులుంటాయని చివరలో కెసిఆర్ ట్విస్ట్ ఇవ్వడంతో వాళ్లకు బీ ఫారం ఇస్తారా? లేదా? అన్న అనుమానాలకు తెరలేచింది. దీంతో సీట్లు దక్కించుకున్న వారిలో టెన్షన్ మొదలయింది. ప్రకటించిన జాబితాలో కొన్ని మార్పు చేర్పులుంటాయని కెటిఆర్ చెప్పకుండే సీట్లు ఖాయమైన అభ్యర్థులకు ఎలాంటి ఆందోళన ఉండేది కాదు.దీంతో అప్పుడే డబ్బు ఖర్చుచేస్తే చివరి నిమిషంలో టికెట్ రాకుండే పరిస్థితి ఏంటనే ఆలోచనలో పడ్డారు. కొంత మంది అభ్యర్థులు అచితూచి ఖర్చుచేస్తున్నారు. టికెట్లు ఇవ్వడమైనా, నిరాకరణ అయినా సర్వే ఆధారంగానే అని అధినేత స్పష్టం చేస్తున్నారు. దీంతో ప్రకటించిన వారందరికీ బీఫాం వస్తుందనే నమ్మకం లేకుండా పోయింది.

# అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా..

### వేచి చూసే ధోరణిలో అధిష్టానం ▲ అదే పంథాలో మైనంపల్లి



అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

అల్వాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: వివాదాల సుడిగుండాలు నుంచి ప్రజలులోకి వెళ్ళిన ఆయన వారి నాడిని తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఫైర్ బ్రాండ్‌గా మోహ మాటం లేకుండా ఉన్నది ఉన్నట్లు చెప్పడం ఆయన నైజం. రాష్ట్ర రాజకీయాలులో నేడు హాట్ టాపిక్‌గా మారా రు. కొడుకు టిక్కెట్ విషయంలో మంత్రి హరీశ్‌రావుపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీలో ఉలికి పాటుకు గురి చేసాయి. ఇది చాలదు అన్నట్లు ఇటీవలే ఎమ్మెల్యేదిగా పేర్కొంటున్న వాయిస్ రికార్డు బయటకి రావడంతో పార్టీ అధిష్ఠానం ఆయనకు మద్య మరింత దూరం పెరిగింది. నేను ఎవరికి భయపడను అది సీఎం అయినా కెటిఆర్ ఆయినా పీఎం అయినా అంటూ చేసిన కామెంట్‌లు వైరల్‌గా మారాయి. మల్కాజిగిరి టిక్కెట్‌ను మరోక వ్యక్తికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ప్రధానంగా ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. శంభీపూర్ రాజు, మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్లు ఇందులో ప్రధానం పేర్కొనడం జరిగింది. ఇదిలా ఉండగా ఇవేమి పట్టించుకోని ఎమ్మెల్యే ప్రజాభివృద్ధి కార్యక్రమాలులో పాల్గొంటున్నారు. మల్కాజిగిరి సర్కిల్‌పై దృష్టి సారించిన ఆయన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లు పంపిణీ చేస్తూ ప్రజలులో ఉంటున్నారు. మల్కాజిగిరిలోని ఓ కాలనీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజాభ్యుదయానికి అహర్నిశలు పని చేశానని వివరించారు. రెండు రోజులుగా వాస్తవాలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు చేస్తున్న వ్యాఖ్యలు పట్ల ఆయన హెచ్చరికలు జారీ చేశారు. వివాదం తరువాత మారిన రాజకీయ పరిస్థితులుపై క్యాడర్ ఇతర ప్రైవేటు సంస్థలు ద్వారా ఆయన ప్రజాభిప్రాయాలను సేకరిస్తున్నారని తెలుస్తోంది. పార్టీ ఎటువంటి చర్యలకు ఉపక్రమించినా ధీటుగా ఎదుర్కొనడంపై కూడా సమాలోచనలు చేస్తున్నారు. భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి సారించిన ఎమ్మెల్యే రాజకీయంగా ఎటువంటి ఇబ్బందులు ఉండ కుండా అన్ని అవకాశాలను వినియోగించుకుంటున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు నుంచి ఆహ్వానాలు ఉన్న నేపథ్యంలో ఆయన అడుగులు ఎటువైపు ఉంటాయనేది ఆసక్తికరమైన అంశంగా మారింది. రాజకీయాలకు అతీతంగా ఇరు పార్టీల్లో ఉన్న ప్రధాన నేతలతో మైనంపల్లికి మంచి పరిచయాలు ఉన్నాయి. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి దిగడానికి సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుతానికి బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగడానికి ఆయన మొగ్గుచూపుతున్నారు. మెదక్ టిక్కెట్ కుమారుడికి ఆశించిన నేపధ్యంలో ఆ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. టిడిపి హయాంలో జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్యేగా పని చేశారు. పాత పరిచయాలు ఇప్పటికి ఉండడంలో వారందరూ మైనంపల్లి కుమారుడికి బాసటగా నిలిచారు. తమ క్యాడర్‌ను హరీశ్‌రావు ఇబ్బందులు పెడుతున్నారని చర్యకు ప్రతి చర్య ఉంటుందంటూనే వ్యక్తిగతంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదే ఆయనకు ప్రస్తుతం తల నొప్పిగా మారింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా అవకాశాలుతో పాటుగా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం టిక్కెట్ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గానికి నిధులు వరదలా వచ్చాయి. అధిష్టానం పెద్దలు సహకారంతో జంటనగరాలులో ఏ నియోజవర్గానికి రాని నిధులను ఆయన రాబట్టారు.

# నన్ను కోసి పడేశారు.. నేను చేసిన తప్పేంటి..?

**ప్రశ్నించిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి**

**రాజకీయ భవిష్యత్తుపై కీలక నేతలతో చర్చలు**

**పార్టీ మారేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం!**



హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త : ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పార్టీ మారేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతోంది. భేతి సుభాష్‌రెడ్డికి కాంగ్రెస్, బిజెపి నుంచి ఆఫర్లు ఉన్నాయని ఆయన వర్గం చెబుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు 115 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే కొన్ని చోట్ల సిట్టింగ్‌లకు టిక్కెట్లు నిరాకరించడంతో మండిపడుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భేతి సుభాష్‌రెడ్డికి కాకుండా బండారి లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ నాయకత్వం టికెట్ ఇచ్చింది. దీంతో ఉప్పల్ బిఆర్ఎస్‌లో కలకలం రేగింది. వాస్తవానికి వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ బిఆర్ఎస్ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డితోపాటు నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బండారి లక్ష్మారెడ్డిలు ఆశించారు.అయితే భేతి సుభాష్‌రెడ్డి, బొంతు రామ్మోహన్‌లలో ఒకరికి టికెట్ వస్తుందని చాలా మంది అంచనా వేశారు. అయితే బిఆర్ఎస్ నాయకత్వం బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించింది. దీనిపై ఇరువర్గాలు కూడా అసంతృప్తితో ఉన్నారు. ఈక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి బొంతు శ్రీదేవి ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి నివాసానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఇన్నాళ్లు వ్యతిరేక వర్గాలుగా ఉన్న భేతి సుభాష్‌రెడ్డి, బొంతు శ్రీదేవి భేటితో ఉప్పల్ బిఆర్ఎస్‌లో రాజకీయం మరింత వేడెక్కింది.

కాగా, మంగళవారం భేతి సుభాష్‌రెడ్డి కార్యకర్తలు, ముఖ్య అనుచరులతో సమావేశమయ్యారు. రాజకీయ భవిష్యత్తుపై కీలక నేతలతో చర్యలు జరిపారు."నన్ను కోసి పడేశారు. నేను చేసిన తప్పు ఎంటి? మేకను బలిచ్చే ముందు కూడా దానికి నీళ్లు తాగిస్తారు..2001 నుంచి తాను పార్టీలో ఉన్నాను, పార్టీ అప్పగించిన బాధ్యతను నిర్వర్తించాను. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఉప్పల్‌లో పార్టీని కాపాడుకున్నా. బండారి లక్ష్మారెడ్డి ఏనాడైన పార్టీ జెండా ఎత్తారా? ఆయనకు టికెట్ ఎలా ఇస్తారు. తాను, బొంతు రామ్మోహన్ ఉద్యమకారులం. టికెట్ ఖరారు చేసే ముందు కనీసం తనతో చర్చించలేదు" అంటూ కార్యకర్తలు, అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పేరుతో గుండయిజం చేసినవారు ఉన్నారు. డబ్బులు సంపాదించిన వారు ఉన్నారు. అయినా వాళ్లకు టికెట్ ఇచ్చారు" అని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా వారం పది రోజులు ఆగుదం..మార్పులు చేర్పులు అని పెద్దలు అంటున్నారని, పార్టీ పెద్దలు నన్ను ఎందుకు కలవడం లేదు?' అన్ని ప్రశ్నించారు. ప్రజలు వెంటే ఉంటా..తనను ఎందుకు తొలగించారో చెప్పాలి. తన క్యాడర్‌ను ఆందోళనకు గురి చేయబోనని చెప్పారు. 10 రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. పార్టీ మారే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు"అన్నారు.

## రహదారుల పరిశీలన



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని రహదారులను మేయర్ మహేందర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించిన రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్

నార్సింగి, ఆగస్టు 29 ప్రభాతవార్త : ఏ ప్రాంతంలో విశాలమైన రహదారులుంటాయో ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని వివిధ రహదారులను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌తో కలిసి అరవింద్ కుమార్ పరిశీలించారు. కార్పోరేషన్ పరిధిలో ఉన్న రహదారులు, వాటి విస్తరణ, మరమ్మత్తులు తదితర అంశాలపై చీఫ్ సెక్రెటరీ ఆరా తీశారు. రాజధాని నగరానికి దీటుగా శివారు మున్సిపాలిటీల్లో రహదారులను నిర్మించేందుకు ప్రణాలికలు రూపొందించడంలో భాగంగానే అధికారులు ఈ పర్యటనలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అరవింద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే, కొత్త పనులు ప్రారంభించి నా దృష్టికి తీసుకురావాలని, పనులను మాత్రం ఆపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర, జల మండలి, ఎస్‌బి, హెచ్‌ఆర్‌డిసిఎల్ లకు సంబంధించిన అధికారుల బృందం పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు

## ఎడమొఖం.. పెడ మొఖానికి తెర

**కలుసుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, ఆగస్టు 29 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వివేకానంద్, ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు గత కొంతకాలంగా ఎడమొఖం పెడమొఖంగా ఉంటున్న విషయం బహాటంగా తెలిసిన విషయమే. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సంక్షేమపథకాల అమలు, పార్టీ సభలు తదితర కార్యక్రమాలు వేర్వేరుగా వెళ్తుండడంతో స్థానికంగా ఉన్న నాయకులు తలలు పట్టుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. అయితే రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే వివేకానంద్‌ను పార్టీ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో బిఆర్ఎస్ వర్గాల్లో ఇకనైనా కలుస్తారా అనే ఆసక్తి నెలకొంది. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఇటీవల ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసేందుకు దండే మూడిలోని ఆయన నివాసానికి వెళ్ళగా అందుబాటులో లేకపోవడంతో కాసేపు వేచి చూసి వెనుదిరిగారు. కాగా మంగళవారం ఎమ్మెల్యే వివేకా నంద్ శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఇంటికి వెళ్ళి కలవడం ప్రాధాన్యతని సంతరించు కుంది. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయంపై తీసుకోవాల్సిన చర్యలు, విదివిధానాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తుంది. కాగా గత కొంతకాలంగా ఎవరికివారు అన్నట్లు ఉన్న ఇరువురు ఇకనైనా కలిసి నడవాలని గులాబీ శ్రేణులు ఆకాంక్షింస్తున్నారు. అయితే రాజకీయాల్లో ఇటువంటివి విషయాలు మా ములే అని, కిందిస్థాయి నాయకులే గందరగోళానికి గురువుతారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఆప్త మిత్రుడు గద్దర్‌ను కోల్పోయా

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**



గద్దర్ కుటుంబంతో గవర్నర్ దత్తాత్రేయ

అల్వాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్‌కు హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాళులర్పించారు. మంగళవారం అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి వచ్చిన గవర్నర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గద్దర్ లేని లోటు పూడ్చలేనిదని ధైర్యంగా ఉండాలని భార్య విమలా గద్దర్, కూతురు వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌లను కోరారు. పేద బలహీన వర్గాలు హక్కులు కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. తన గళం ద్వారా లక్షలాది మంది గొంతుకై నిలాచారని కొనియాడారు. నాలుగు దశాబ్దాలుగా గద్దర్‌తో పరిచయం ఉందని దత్తాత్రేయ తెలిపారు. అనంతరం మహాబోధి పాఠశాలలోని గద్దర్ సమాదిని సందర్శించారు.

## స్పా ముసుగులో వ్యభిచారం

హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త: స్పాముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న రెండుసెంటర్లపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్పాసెంటర్ల లో యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్సై కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. మెహిదీపట్నం ప్రాంతానికి చెందిన ఓమహిళ, ఇతర ప్రాంతాల నుంచి యువతులను తీసుకు వచ్చి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. 14మంది యువతులను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.

## ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, ఆగస్టు29 ప్రభాతవార్త : గత రెండు రోజులుగా చిక్కడపల్లిలోని పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్స వాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిసాయి. మంగళవారం స్వామివారి సన్నిదిలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను పాంచరాత్రాగమ విధానాలతో అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.



**ఓనం సెలబ్రేషన్**

బంజారాహిల్స్ లో ఓనం వేడుకల్లో పాల్గొన్న మహిళలు



మింట్ కాంపౌండ్‌లో ఎన్టీఆర్ వంద రూపాయల నాణెం కొరకు బారులు తీరిన జనం



## తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రామకృష్ణ

కంటోన్మెంట్, ఆగస్టు 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె. రామకృష్ణ కాకాగూడలో తాగునీటి పైప్ లైన్ పనులను ప్రారంభించారు. త్వరితగతిని పైప్‌లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. సుస్మిత శంకర్‌రావు, వార్డు అధ్యక్షుడు విజయ్ యాదవ్, హరిశంకర్, బాలకిస్తి, భిక్షపతి, కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

అల్వాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని తిరుమల ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రైన్ పనులను ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆమె అదేశించారు. దశాబ్దాలు కాలంగా ఉన్న వరద ముంపుకు బాక్స్ డ్రైన్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజు, డిఇఇ రంజిత్, ఎఇ లక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు పాల్గొన్నారు.

## మృతి చెందిన పారిశుధ్ధ్య కార్మికురాలి కుటుంబానికి న్యాయం చేయాలి


ధర్నాలో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని రామ్‌కోఠిలో జరిగిన బస్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పారిశుధ్ధ్య కార్మికురాలు సునీతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలు కార్మిక సంఘాలు, పారిశుధ్ధ్య కార్మికులు మంగళవారం హైదర్‌గూడలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మృతురాలు సునీత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని, ఆమె పిల్లల బాగోగులను బస్‌కు సంబంధించిన స్కూల్ యాజమాన్యం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకు 210కోట్ల రూపాయలతో పనులు

**మంత్రి తలసాని**


బుద్ద భవన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి

బేగంపేట ఆగస్టు 29,ప్రభాతవార్త : సనత్ నగర్ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు 210కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య,పాడి పరిశ్రమల అభివృద్ధి సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని రాణిగంజ్ రైల్వే బ్రిడ్జి (ఆర్ యుబి) విస్తరణ,సనత్‌నగర్ ఆర్‌ఓబి,ఫతేనగర్ ఫ్లై ఓవర్ విస్తరణ (ఆర్‌ఓబి) పనుల పురోగతిపై మంగళవారం బుద్ద భవన్‌లో రైల్వే,జిహెచ్ఎంసీ,ఎలక్ట్రికల్ తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వీటి నిర్మానం కోసం 210 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని,అందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ప్రభుత్వం నూతన రోడ్ల నిర్మాణం అండర్ పాస్‌లు ఫ్లై ఓవర్‌లు లింక్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. అమీర్ పేట లోని కనకదుర్గమ్మ దేవాలయం నుండి ఫతేనగర్ ఫ్లై ఓవర్ వరకు రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ తో వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా చేయడం జరిగిందని తెలిపారు.ఫతేనగర్ ఫ్లై ఓవర్ పై కూడా ట్రాఫికన రద్దీ అధికంగా ఉంటున్నందున ప్రస్తుతం ఉన్న2లైన్ల రోడ్డును 4లైన్ల రోడ్డుగా విస్తరించనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్,సనత్ నగర్ కార్పోరేటర్ కొలన్ లక్ష్మి,ఈఎన్‌సీ జియా ఉద్దీన్,చీఫ్ టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్ర ప్రసాద్ నాయక్,హెచ్ ఆర్ డీ సీ ఎల్ సీ ఈ సరోజ,ఖైరతాబాద్ నార్త్‌జోన్ జోనల్ కమీషనర్‌లు వెంకటేష్ ధోత్రే,రవికిరణ్,చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ సుబ్రమణ్యం ,రైల్వేస్ డిప్యూటీ సీ ఈ మనోహర్ రెడ్డి,ఎలక్ట్రికల్ ఎస్ ఈ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## 26 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కుల పంపిణి


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద దరఖాస్తు చేసుకున్న 26 మందికి హిమాయత్‌నగర్ ఎంఆర్ఓ కార్యాలయంలో మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి చెక్కులు పంపిణి చేశారు. 23 మందికి షాది ముబారక్ పథకం కింద చెక్కులు, మరో ముగ్గురు కళ్యాణలక్ష్మి పథకం కింద చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే తమను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కారిస్తున్నారని తెలిపారు. వారు సిఎం కెసిఆర్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

**12.30 లక్షల నిధులతో మంచినీటి పైప్‌లైన్ ప్రారంభించిన కాలేరు**

బాగ్ అంబర్‌పేట సోమసుందర్‌నగర్‌లో 12.30 లక్షలతో నిర్మించనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సంబంధిత అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి అద్దాలు పంపిణీ


అద్దాలు పంపిణీ చేస్తున్న ప్రేమ్ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 29, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి సూచన మేరకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో అవసరమైన వారికి మంగళవారం కూకట్‌పల్లి సీనియర్ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు పటేల్, తిరుపతి, సంతోష్‌గౌడ్, పద్మయ్య, వినోద్, రవి కుమార్‌గౌడ్, కృష్ణమోహన్, లక్ష్మీయాదవ్, జగదీష్, వేణుగోపాల్‌రెడ్డి, శంకర్, రామిరెడ్డి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : కార్పొరేటర్ ప్రణయయాదవ్


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రణయయాదవ్

నిజాంపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : నిజాంపేట నగరపాలక సంస్థ ఎదవ డివిజన్‌లోని శ్రీనివాసనగర్ పార్క్, ఎన్టీఆర్‌నగర్ గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్ శనిగల ప్రణయయాదవ్ పరిశీలించి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమీషనర్ రామక్రిష్ణారావు, 10వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు

## నియోజకవర్గంకు అభివృద్ధికి నిధుల కొరత లేదు : కెపి.వివేకానంద్

జీడిమెట్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మంత్రి కెటిఆర్ సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధికి నిధుల కొరత లేదని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీలేఅవుట్, రాయల్‌ఫామ్స్, ప్రెస్టీన్‌ప్యాలెస్ కాలనీలలో ఎస్ఆర్‌డిపి పథకం ద్వారా రూ,2కోట్ల75లక్షల వ్యయంతో చేపడుతున్న సిసిరోడ్డు, బాక్స్‌డ్రైన్, గాజులరామారం గ్రామంలో రూ,54లక్షలు, మహంకాళీ వీధిలో రూ,49.6లక్షలు, వీనస్ రాక్‌హైట్స్‌లో రూ,64లక్షలతో భూగర్భడ్రైనేజీ వ్యవస్థ, బతుకమ్మబండలో రూ,1కోటి రూపాయలతో చేపట్టనున్న సిసిరోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఫాక్స్‌డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ అధ్యక్షులు సోమేష్‌యాదవ్, నాయకులు బాలరాజు, మక్సూద్‌అలీ, కమలాకర్, ఇబ్రహీమ్, నవీన్ వెంకటేష్, గోవర్ధన్‌రెడ్డి, తదితర నాయకులు, వివిధ విభాగాల అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### విద్యతో పాటు ఆటలు, కళలను కూడా ప్రోత్సహించాలి

**ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, ఆగస్టు 29, ప్రభాతవార్త: విద్యార్థులను కేవలం విద్యకే పరిమితం చేయకుండా వారిని ఆటలు, కళలలో కూడా రాణించే విధంగా ప్రోత్సహించాలని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ సీ.కే.టైక్‌వాండో మూర్షల్ ఆర్ట్సలో విజేతగా నిలిచిన ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ విద్యార్థి ఎం.డీ హర్షద్‌ఖాన్‌ను పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలతతో కలసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12 దేశాలు పాల్గొన్న సీకే టైక్‌వాండో మార్షల్ ఆర్ట్స్‌లో మన దేశం నుండి తెలంగాణకు చెందిన మా విద్యార్థి హర్షద్ ఖాన్ పాల్గొనటమే కాకుండా స్వర్ణపతకం సాధించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## మానవత్వం, మంచితనం ప్రతి ఒక్కరిలో ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న బండా ప్రకాష్‌ముదిరాజ్. చిత్రంలో జస్టిస్.బి.చంద్రకుమార్, దయానంద్ తదితరులు

సైఫాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిలోనూ మానవత్వం, మంచితనం దయాగుణం, సహాయతత్వం ఉండాలని రాష్ట్ర శాసన మండలి డిప్యూటి ఛైర్మన్ డా.బండా ప్రకాష్ ముదిరాజ్ సూచించారు. భారత రత్న ప్రముఖ సంఘ సేవకురాలు మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎదుటి మనిషిని ప్రేమించే గుణం ఉండాలని, నిస్వార్థంగా సేవలు అందించాలని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మైన సేవకురాలు మదర్ థెరిస్సా అని ఆయన కొనియాడారు. ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందించిన మదర్ థెరిస్సా అమ్మగా ఖ్యాతి గడించారన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిది అభాగ్యుల పాలిట ఆశాజ్యోతి దీన జనులకు దయామూర్తి అమ్మ థెరిస్సా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమీర్ ఫౌండేషన్ ప్రతినిధి ఫారుక్అలీఖాన్, అక్టర్, బిజెపి రాష్ట్ర కోశాధికారి షెక్ రహమతుల్లా, కౌన్సిల్ అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ ముదిరాజ్, మేజర్ జయసుధ, రామకృష్ణ, జక్కుల విజుత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు వివిధ రంగాలలో విశేషమై న సేవలు అందించిన ప్రముఖులకు మదర్ థెరిస్సా స్మారక అవార్డులను అందజేశారు.

## పేద ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

మెహిదీపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త : పేద ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని టీడీపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారి వెంకటేష్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. నందమూరి రూ.100 నాణెంను విడుదల చేయడంతో మంగళవారం కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు లంగర్‌హౌస్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాలుర్పించారు. అనంతరం బండారి వెంకటేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ గొప్ప నటుడే కాకుండా రాజకీయ రంగంలో ప్రవేశించి అనధికాలంలోనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన గొప్పవ్యక్తి అన్నారు. అనంతరం కార్వాన్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై గోల్కొండ, ఆసీఫ్‌నగర్ మండల తహశీల్దార్‌లకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సురేందర్‌సింగ్ నాయకులు రాఖేష్, శివరాజ్, శ్రీను, ఖైరుద్దీన్, చంద్రకాంత్, దేవేందర్, ధన్‌రాజ్ కార్యకర్తలు ఉన్నారు.

## ఉద్యోగ భద్రత, రెగ్యులర్ వేతనాల చెల్లింపుకు కృషి

**బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్**

చిక్కడపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డులో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి ఛైర్మన్ పులిమామిడి నారాయణ పేర్కొన్నారు. బోర్డులో పనిచేసే మీటర్ రీడర్లంతా రెవెన్యూ కలెక్షన్ చేయడంలో, బిల్లుల చెల్లింపులో కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో హైదరాబాద్‌మెట్రోవాటర్‌వర్క్సససప్లై సీవరేజ్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మీటర్ రీడర్స్ సమావేశం జరిగింది. రాంబాబుయాదవ్, నారాయణ మాట్లాడారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజ్, మీటర్‌రీడర్స్ నాయకులు బాలకృష్ణారెడ్డి, రమేష్, సందీప్‌రెడ్డి, విక్రమ్, సోమిరెడ్డి, రవి, నాయకులు వాసు, నాగార్జున, కుమార్,నరేందర్‌బాబు, యాదగిరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల తొలగింపు

**వార్త ప్రభావం**

నిజాంపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండలం సాయినగర్‌లోని సర్వేనంబర్ 186లోని ప్రభుత్వ స్థలాన్ని కొందరూ ఆక్రమించి కొంతకాలంగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో 'ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు' అనే శీర్షికతో ఈనెల 27న ప్రభాతవార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారుల స్పందించారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం సదరు ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి ఆక్రమణలు జరిగినట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేధించారు. వారి ఆదేశానుసారం ప్రొక్లెయినర్ సహాయంతో ఆక్రమణలు తొలగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మణికొండ మున్సిపల్ అభ్యున్నతికి అహర్నిషలు కృషి

**చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్**

**రూ.6.కోట్ల 16.లక్షల పనులకు తీర్మాణం చేసిన కౌన్సిల్**


మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చైర్మన్ నరేందర్, సభ్యులు

నార్సింగి, ఆగస్టు 29 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేస్తున్నామని చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులంతా కలిసి కౌన్సిల్ సర్వ సభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులంతా ప్రజల సమస్యలపై చర్చించి రూ.1కోటి 15.లక్షలను పార్కుల అభివృద్దికి, రూ.కోటి 12.లక్షలను ఎస్‌డబ్ల్యుడి వేయడానికి, సీసీ రోడ్లు వేసేందుకు రూ.88.లక్షలు, ఇతర అభివృద్ది పనులకు గాను రూ.3కోట్లను మొత్తంగా రూ.6.కోట్ల 16.లక్షల పనులకు ఏకగ్రీవంగా తీర్మాణాలు చేశారు. ఇప్పటికే రూ.98.కోట్ల పనులను తీర్మాణాలు చేసుకున్నామని, కొతనత పనులు చేసేందుకు ఆర్థిక వెసలుబాటు లేదని కమీషనర్ ఫల్గున్ కుమార్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు డిఇ దివ్యజ్యోతి, మేనేజర్ బిఎన్‌కె రమప్త్, ఏఈఈ సాయి మౌనిక, టిపిఓ రాఖేష్, జెఏఓ వీరాస్వామి, జల మండలి, శివరేజీ మేనేజర్ స్ఫూర్తిరెడ్డి పాల్గొన్నారు.

## వినాయకచవితి జరుపుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి

**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్**


సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్

ధర్నాచౌక్, ఆగస్టు 29, ప్రభాతవార్త: వినాయక చవితి పండుగ శాంతి యుతంగా జరుపుకునేందుకు ప్రభుత్వం సహకరించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఏ.వినయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కవాడిగూడలో ముషీరాబాద్ నియోజకవర్గం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేసించి వినయ్‌కుమార్ మాట్లాడుతూ వినాయకచవితి పండుగ ఘనంగా జరుపుకునేందుకు గణేష్ మండప నిర్వాహకులకు ఉత్సవ సమితి సభ్యులు సహాయ సహకారాలు అందిస్తారని స్పష్టం చేశారు. పండుగ ఏర్పాట్లలో పోలీసులు ఎలాంటి ఆంక్షలు విధించకుండా సామరస్యంగా ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ సమావే శంలో ముఖ్య సలహాదారులు పరిమళ్‌కుమార్, మహేందర్‌బాబు, శక్తిసింగ్, పూసరాజు, బలరాం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని నివాసం వద్ద ఆశావర్కర్ల అరెస్ట్

కంటోన్మెంట్, ఆగస్టు 29 ప్రభాతవార్త: జీతాలు పెంచాలని కోరుతూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మెమోరాండం సమర్పించేందుకు వచ్చిన ఆశావర్కర్లను పోలీసులు అరెస్ట్ చేసి బోల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆశావర్కర్‌లకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో లేడని తలసాని సెక్యూరిటీ సిబ్బంది చెప్పినా వినకుండా తలసాని నివాసం వద్దకు వెళ్ళే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోని తీసుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. 74 మంది ఆశావర్కర్‌లు, నలుగురు సీఐటీయూ మహిళా నేతలు అక్కడికి చేరుకున్నారు. దీంతో మహిళా పోలీసులు వారిని అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయాలి

సైఫాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబరు 11వ తేదీ నుంచి అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి జాతీయ నాయకురాలు డా.బి.వి.విజయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ అంగన్‌వాడీఈ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో వారు మాట్లాడారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న లక్షలాది మంది మహిళా వర్కర్స్ వంద రూపాయల వేతనం నుంచి పనిచేస్తూ అనేక ఉద్యమాలు, ఆందోళనలు చేసి కొంత మేరకు విజయం సాధించినప్పటికి నేటికి వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గు చేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయీశ్వరి, నందూరి కరుణకుమారి, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని, నాయకులు సమ్మయ్య, నారటి ప్రసాద్, సి.హెచ్ సీతామహాలక్ష్మి, ప్యారీజాన్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగు భాషా గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే

**రయిత సుద్దాల అశోక్ తేజ**


సుద్దాల అశోక్‌తేజకు మెమోంటోను అందజేసి సన్మానిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

మెహిదీపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త : తెలుగు భాషా గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని ప్రముఖ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మంగళవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో వ్యవహారిక భాషోద్యమకారుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత డాక్టర్. సుద్దాల అశోక్‌తేజ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం మాట్లాడారు. మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులను ఏవిదంగానైతే మరువకుంటా ఉంటామో అదే విధంగా తెలుగు భాషను కూడా మరువరాదన్నారు. మనం అనుకున్న గమ్యాన్ని చేరాలంటే ఎన్ని సముద్రాలైనా దాటాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ .అమృత, తెలుగు విభాగాధిపతి డాక్టర్. విష్ణుప్రియ, డీన్లు డాక్టర్. వీనాపతంగి, మహితా, సరళ, శ్రీకళ అధ్యాపక బృదం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నార

## బిజెపి రాష్ట్ర ఐటి కో కన్వీనగర్‌గా రాహుల్ నేతికార్


రాహుల్ నేతికార్‌ను సన్మానిస్తున్న గోవా రాజ్య సభసభ్యులు సదానంద్ తనవాడే

తార్నాక, ఆగస్టు 29 ప్రభాతవార్త: బిజేపి తెలంగాణ రాష్ట్ర ఐటి కో కన్వీనగర్‌గా రాహుల్ నేతికార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నియామకపు పత్రాన్ని అందజేశారు. గోవా రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు సదానంద్ సెట్ తనవాడే, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్ గౌడ్, మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పోచయ్య యాదవ్, కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి రాహుల్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాహుల్ నేతికార్ మాట్లాడుతూ తన పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, అధ్యక్షులు శ్యాం సుందర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ రంగంలో పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## దివ్యాంగులు, బధిరుల సమస్యలను పరిష్కరించకుంటే ఆమరణ దీక్ష

చిక్కడపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు, బధిరుల సమస్యలను వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆమరణదీక్ష చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తేలేదని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, వి.భారతి, ఉపాధ్యక్షుడు కాటమోని వెంకటేశ్ హెచ్చరించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రం ఆవరణలో డిమాండ్లకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛలో సెక్రటేరియట్ ఆందోళన సందర్భంగా తమను ఆకరణంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఇదే విధంగా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తే వచ్చే నెలలో ఇందిరాపార్కు వద్ద ఆమరణదీక్షా కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగులకు సంబంధించిన సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి ఆయా సమస్యలను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ మహాధర్నా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## సంక్షేమ పథకాల అమలు నచ్చడంవల్లే బిఆర్ఎస్‌లో చేరికలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న పార్టీ శ్రేణులు

కూకట్‌పల్లి, ఆగస్ట్ 29, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ విదివిధానాలు ముఖ్యమంత్రి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు నచ్చడం వల్లనే ప్రతి ఒక్కరూ తమ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కెపిహెచ్‌బి కాలనీ డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాలనీకి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బచ్చు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ విదివిధానాలు వాటి సిద్ధాంతాలు నచ్చడం వల్లే పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియపరుస్తూ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం నిస్వార్థంగా పని చేస్తామని ఆయన తెలిపారు.

## బిసిల సంఘటిత పోరాటానికి సమైఖ్యం కావాలి

**హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు**


బిసి సంఘ నేతలు ఆర్.కృష్ణయ్యకు అహ్వాన పత్రికను అందజేస్తున్న బత్తుల సిద్దేశ్వర్లు తదితరులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలంగాణలో యావత్ హిందూ బిసిలు ఏకమై ఉద్యమించాలనిహిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్రంలోని బిసి సంక్షేమసంఘ నేతలు వి. హనుమంతరావు, జాతీయ బిసి సంఘ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ముషీరాబాద్ ఎంఎల్ఎ ముఠాగోపాల్ తదితరులను కలిసి హిందూ బిసి మహాసభ ఆధ్వర్యంలో వచ్చేనెల మూడున నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా బత్తుల సిద్దేశ్వర్లు తోపాటు మహిళా అధ్యక్షురాలు లింగాల శోభాగౌడ్, నాయకులు చింతలగారి వెంకటస్వామి, బత్తుల రామ్‌నర్సయ్య, పర్వత సతీష్‌కుమార్, మారిశెట్టి నర్సింహ్మారావు, ఆది సంజీవ్, పంతుల మల్లయ్య పాల్గొన్నారు.

## అవమానాలు భరించలేక బిఆర్ఎస్‌కు రాజీనామా

**బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.చింతలయాదగిరి**

**రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ నాయకులు నాగరాజు**

దుండిగల్, ఆగస్టు 29 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.చింతల యాదగిరి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు చింతల నాగరాజులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. మంగళవారం గండిమైసమ్మలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి 23 సంవత్సరాలుగా పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్న ప్రాధాన్యత లేకపోవడం, పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అధిష్టానం పట్టించుకోకుండా అవమానాల పాలు చేసింది. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఆయన వేధింపులు తట్టుకోలేక అధిష్టానానికి చెప్పుకుందామని పలుమార్లు వెళ్లి ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకలేదు. . తన మద్దతుదారులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ వారం రోజుల్లో ప్రకటిస్తామన్నారు.

## శాస్త్రీయ అవగాహనతో చంద్రయాన్ లఘునాటక రూపకం

చిక్కడపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: విద్యతో పాటు క్రీడలు, కళారంగాలపై యువతీయువకులు దృష్టినిసారించాలని వక్తలు పేర్కొన్నారు. ఆ దిశలో కఠినమైన దీక్షాపట్టుదలతో సమాభ్యుదయంలో భాగస్వాములు కావాలని మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో న్యూ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉదయ్ భాస్కర్, డైరెక్టర్‌లు ప్రదీప్, పల్లవి, శ్రీదేవి పాల్గొన్నారు.

## పద్మారావునగర్‌లో పర్యటించిన అధికారులు, నేతలు



సికింద్రాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారావునగర్ సాయిబాబా దేవాలయం స్ట్రీట్ నెంబర్ 1 కాలనీ బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ వివిధ శాఖల అధికారులతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీరు, రోడ్డు, శానిటేషన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించనున్నట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, అధికారులు బ్రహ్మారెడ్డి, ఆంజనేయులు, నవీన్, గోవిందరాజ్, నేతలు వెంకటరమణ, హరిచారి, ముక్కశ్రీను, సురేష్, వెంకటేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి చొరవతో రోడ్డు నిర్మాణానికి మోక్షం

**మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి**



రోడ్డు నిర్మాణం పనుల వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

తార్నాక, ఆగస్టు 29 ప్రభాతవార్త: సంవత్సరాల తరబడి లాలాపేట్ సత్యనగర్ అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి నోచుకోని రోడ్డు ఎట్టకేలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మోక్షం లభించడం సంతోషంగా ఉందని మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బండకార్తిక చంద్రారెడ్డి కాలనీ వాసులతో కలిసి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్తికచంద్రారెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి రైల్వే అధికారులు రోడ్డు వేయకుండా అడ్డుకుంటున్నారని గతంలో కిషన్ రెడ్డి పాదయాత్ర చేసిన సంద ర్భంగా తాము ఈ సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లామని దీంతో మంత్రి కిషన్ రెడ్డి అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. తాను మేయర్‌గా ఉన్న సమయంలో రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్తికరెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్య నగర్, ఇందిరానగర్, శ్రీపురి కాలనీ, సంక్షేమ సంఘాల ప్రతినిధులు నాగేందర్ రెడ్డి, శివరామిరెడ్డి, మహేష్, బిజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి, వేణుయాదవ్, పోచయ్య యాదవ్, శారద మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈనెల 31 నుంచి గ్రాండ్ నర్సరీ మేళా

**నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ప్రదర్శన బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు**



హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త : నేడు మొక్కలు నాటడం అంటే రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమేనని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. 14వ గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఆల్ ఇండియా హార్టీకల్చర్, అగ్రికల్చర్ షో ఈనెల 31 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ షోలో హార్టీకల్చర్ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అగ్రికల్చర్ ఎనర్జీ సేవింగ్ టెక్నాలజీ, ఆగ్రికల్చర్ సైన్స్, ఫుడ్ ఇండస్ట్రీ ఉత్పత్తులు ప్రదర్శిస్తారని తెలిపారు. హాట్ క్లైమెట్ యాపిల్, డ్రాగన్‌ఫ్రూట్, న్యూవెరైటీ ప్లాంట్స్, హైడ్రోఫోనిక్, టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్ వంటి నూతన టెక్నాలజీ ఈ షోలో ప్రదర్శిస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా 150కు పైగా నర్సరీ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా వెస్ట్‌బెంగాల్‌లోని డార్జిలింగ్, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మహారాష్ట్రలోని ముంబయి, పూణే, షిర్డీ, కర్ణాటకలోని బెంగుళూరు, తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్, ఎపిలోని కడియం ఇతర ప్రాంతాలతో పాటు రాష్ట్రం నుంచి వచ్చిన ప్లాంట్స్ ప్రదర్శిస్తారని తెలిపారు.

## సంగీత నృత్య లలిత జానపదులు భారతీయ సంస్కృతిలో భాగాలే



సన్మానితులతో నాట్యగురువులు, విజయకుమార్, సుధామాల, సుధారాణి, చంద్రశేఖర్

నాంపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : అతి ప్రాచీనకాలం నుండి సంగీతం, నృత్యం, లలిత, జానపద కళలు అన్నీ మన భారతీయ సంస్కృతిలో భాగాలేనని ప్రఖ్యాత నాట్యగురువు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యుడు డా. భాగవతుల సేతురాం అన్నారు. బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో వారంరోజులపాటు జరుగుతున్న నవ్యనాటక సమితి 48వ అకిలభారత సంగీత నృత్య ప్రదర్శనలు-పోటీల 4వ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేతురాం ఈ జాతీయస్థాయి పోటీలు యువకళాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని, ప్రతిభను చాటుకోవడానికి ఉపకరిస్తున్నాయన్నారు. కళ కేవలం వరంకాదు అదొక గొప్పకృషి, సాధనల స్వయంవర మని చమత్కరించారు. గౌరవ అతిథి, తెలుగు విశ్వవిద్యాలయ నృత్యశాధిపతి డా. వనజ ఉదయ్ యువకళాకారులందరూ తమలో నిద్రాణ్ణం, నిగూఢమైన ఉన్న కళకు పదునుపట్టి చక్కగా ప్రదర్శించాలని సూచిస్తూ స్పర్థయావర్థతే విద్యా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, పండితులు డా. నందూరి విద్యారణ్యస్వామి, నృత్యగురువు పి.శివప్రసాద్, సంస్థ అధ్యక్షుడు వి.విజయకుమార్, సుధామాల, సుధారాణి, వాణీరమణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలి



నేతలో సమావేశమైన మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్ ర్‌రెడ్డి అన్నారు. మోండామార్కెట్ నేతలు, కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ఇతర నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం అమలు జరుపుతున్న పథకాలను ఇంటింటికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే పార్టీ అభివృద్ధి కోసం నేతలు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల హరికృష్ణ, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మధుకర్, వోడెల అజయ్, సుజన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, సందీప్ ముదిరాజ్, జోడీ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎన్నికల వాగ్ధానాలన్నీ నెరవేరుస్తున్నాము

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో రూ.2కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 29 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నీ నెరవేరుస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని 1,2,3,5,15.వ వార్డుల పరిధిలో రూ. 2. కోట్ల 7.లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ పనులను మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే వారికి అధికారంను అప్పగిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని తాము ఆచరణలో చేసి చూపించామన్నారు. ఏ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధులుగా ఎంపికయ్యామో అదే ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు శక్తివంచన లేకుండా కష్టపడ్డ వారినే ప్రజలు అక్కున చేర్చుకుంటారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులు తెలుసుకొని వెనువెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సాగర్‌గౌడ్, అస్లాం, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, నాయకులు పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, వెంకటేష్, లక్ష్మీభాయి, సాయిబాబా పాల్గొన్నారు.

## పాతబస్తీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రభుత్వం



బహదూర్‌పుర బిఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీబాక్రీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషి,మల్లిఖార్జున్ యాదవ్‌లు

చార్మినార్, ఆగస్టు 29 ప్రభాతవార్త : పాతబస్తీ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీ బాక్రీ అన్నారు.సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషి,పి.వీరామణి, మల్లిఖార్జున్ యాదవ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కలిసి మీర్ ఇనాయత్ అలీ బాక్రీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే పాతనగరం అన్ని రంగాలలోను పురోగతిని సాధించిందని తెలిపారు.సీనియర్ బిఆర్ఎస్‌నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలియజేశారు.పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 97 సీట్లు కేటాయించాలి

**తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ**



తెలంగాణ సమాజ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, సమావేశానికి హాజరైన ప్రతినిధులు

ఫిల్మ్‌నగర్, ఆగస్ట్ 29, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 97సీట్లు కేటాయించాలని తెలంగాణ సమాజ కాంగ్రెస్ (టిఎస్‌సి) నిర్ణయించింది. బిసిలకు 61, ఎస్సీలకు 22, ఎస్టిలకు 10, మైనార్టీలకు 4 సీట్లను కేటాయించాలని పార్టీ ఈ మేరకు తీర్మానించింది. అదేవిధంగా అన్ని పార్టీలు ఈ ఫార్ములాను పాటించాలని డిమాండ్ చేసింది. కేంద్రమాజీ మంత్రి పి.శివశంకర్ తనయుడు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ నేతృత్వంలోని తెలంగాణ సమాజ కాంగ్రెస్ వ్యూహాత్మక రాజకీయ సమావేశం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో మంగళవారం నిర్వహించారు. రాజకీయంగా అనగదొక్కబడుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై ఈ సందర్భంగా చర్చాగోష్టి జరిగింది. డా.వినయ్ అతిథిగా హాజరైన ఈ సమావేశానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు పాండుయాదవ్ అధ్యక్షత వహించారు. ప్రస్తుతం అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీలకు 26 స్థానాలున్నాయని, వారికి మరో 6 జనరల్ సీట్లలో పోటీ చేసే అవకాశాన్ని టిఎస్‌సి కల్పిస్తుందని వినయ్ వెల్లడించారు. అదేవిధంగా మరో 4 సీట్లలో మేనార్టీలకు కేటాయిస్తామని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశలో భాగంగానే టిఎస్‌సి నిర్ణయాలుంటాయని ఆయన స్పష్టం చేశారు. . ఈ కార్యక్రమంలో దోశెపల్లి నరహరి, వడ్డేపల్లి రామకృష్ణ, ఎంఎస్ వెంకటరెడ్డి, డాక్టర్ అనికేత్, డాక్టర్ కంటె సాయన్న, గుట్ట గంగాధర్, ఆర్.చంద్రశేఖర్, నవీన్, వేణు తదితరులు పాల్గొనగా అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు.

## మన దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి



చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చార్మినార్,ఆగష్టు 29 ప్రభాతవార్త : మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.శ్రీ బాల ఉగ్ర నర్సింహ్మా స్వామి దేవాలయంలో ఆయన కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి రుద్ర భాస్కర్ మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.దేవాలయం కమిటి ప్రతినిధులు చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ కుటంబ సభ్యులను శాలువ కప్పి సన్మానించారు.

## ప్రపంచ హాకీలో ఒక లెజెండరీ ఆటగాడు ధ్యాన్‌చంద్



ధ్యాన్‌చంద్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విద్య, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి

ధర్నాచౌక్, ఆగస్టు 29, ప్రభాతవార్త: 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత హాకీలో స్వర్ణ పతకాలు సాధించి, ప్రపంచ హాకీలో ఒక లెజెండరీ ఆటగాడు గా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని విద్య, సంక్షేమం, మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం దోమలగూడలోని ప్రభుత్వం ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ధ్యాన్‌చంద్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ దిగ్గజ హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని దేశంలో జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవటం విశేషమని, మన దేశానికి గొప్ప పురస్కారాలను అందించిన ఆయనకు మనమంతా ఘనంగా నివాళులర్పించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ రామ్‌రెడ్డి, ఇటర్నేషనల్ ఫోక్ సింగర్ బిక్షు నాయక్, టిజిపిఈటీప అధ్యక్షులు టి.విజయసాగర్, పిఈటిఏటిఎస్ అధ్యక్షులు డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ సోమేశ్వరరావు, నరహరి, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమ్ జమ్ హోటల్ యజమానికి 3రోజుల జైలు

బేగంపేట ఆగస్టు 29,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా హోటల్ నిర్వహిస్తున్న జమ్ జమ్ హోటల్ యజమాని ఎండీ రహమత్ ఆలీఖాన్ (41)కు మూడు రోజుల జైలు శిక్ష పడింది.రాంగోపాల్‌పేట పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఆసిఫ్ నగర్ కు చెందిన రహమత్ ఆలీఖాన్ ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న జమ్ జమ్ హోటల్ నిర్వహిస్తున్నాడు.ఇతను హైదరాబాద్ పోలీసుల నిబంధనలు పాటించకుండా రాత్రి ఒంటి గంట దాటిన తరువాత కూడా హోటల్ నడుపుతున్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని న్యాయస్థానంలో హాజ రు పర్చారు.న్యాయమూర్తి అతనికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి నట్లైతే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు రాంగోపాల్‌పేట పోలీసులు తెలియజేసారు.

## కేంద్రంలో బిజెపి పాలనపై రాష్ట్ర ప్రజల హర్షం

**వడ్డేపల్లి రాజేశ్వరరావు**



స్థానికులతో కలిసి పర్యటిస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 29, ప్రభాతవార్త : కేంద్రంలో మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఇంటింటికి బిజెపి భరోసా పేరిట 54వ రోజు పాదయాత్రను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఫతేనగర్ డివిజన్ మాధవి నగర్‌లో ప్రారంభించారు. గడపగడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉదయ్‌కుమార్, రామ్మోహన్, సతీష్‌గౌడ్, భనిశ్, శ్రీనివాస్‌రెడ్డి, యాదిగిరి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

యాకుత్‌పుర,ఆగష్టు 29 ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పాతబస్తీ టిడిపి నాయకులు మంగళవారం బహదూర్‌పుర మండలం తహసీల్దారకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిటిడిపి కార్యదర్శులు డాక్టర్.ఆవుల భరత్ ప్రకాష్,పెద్దోజు రవీంద్రచారిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయటంలో అన్ని విధాల విఫలమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతబస్తీ టిడిపి నాయకులు కె.జోగేందర్ సింగ్,బి.శ్యామ్ సుందర్, రమేష్,దస్తగిరి, అహ్మద్ షరీఫ్,మహ్మద్ చాంద్,బి.శ్రీకాంత్, నాగేష్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలి: లాస్యనందిత



బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమైన కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య నందిత, మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య

కంటోన్మెంట్,ఆగస్టు 29 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధులను బారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలిసి కట్టుగా పనిచేయాలని కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత సూచించారు. మంగళవారం 5వ వార్డు గృహ లక్ష్మి కాలనీలోని తమ కార్యాలయంలో బిఆర్ఎఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కాలనీలు, బస్తీల ప్రజలంతా గులాబి పార్టీకే మద్ధతు తెలుపుతున్నామన్నారు. కంటోన్మెంట్ నాన్న చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని పార్టీలకు అతీతంగా సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు ప్రజల నుంచి సమాచారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య, తెలంగాణ ఉద్యమ కారుడు ప్రభుగుప్త, బిఆర్ఎస్ నాయకులు కిరణ్, పెంట శ్రీహరి, సాయికుమార్, రవి, ప్రేమ్ కుమార్, విజయ్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్ బిఆర్ఎస్ అసెంబ్లీ టికెట్టు తనకు కేటాయించాలని ఎమ్మెల్సీ కవితను కోరుతున్న ఆ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు మహేందర్‌కుమార్

## నియోజక వర్గంలో అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కార్పోరేటర్ రాసూరి సునిత

మెట్టుగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజక వర్గం పరిధిలోని ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. మెట్టుగూడ కార్పోరేటర్ రాసూరి సునితతో కలిసి డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో రూ. 1.8 కోట్ల వ్యయంతో చేపడుతున్న వివిధ రోడ్లు, సివరేజ్ లైన్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ అన్ని రోడ్ల పునర్నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్టుగూడ కేశవనగర్, తార్నాక విజయపురి కాలనీ, ముదిరాజ్ సంఘం, యూత్ క్లబ్ వైట్ హౌజ్, దాదర్ కాంపౌండ్, మైలార్ గడ్డ, ఎంటీఆర్‌నగర్, చిలుకలగూడ, చింతబావి ప్రాంతాల్లో పద్మారావు పాదయాత్ర నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, జలమండలి డీజీఎం సరిత, మేనేజర్ నిఖిత రెడ్డి, సిబ్బంది అశోక్, శ్రీను,పాపారావుతో పాటు సీనియర్ నాయకులు గీతా దయాకర్, వంజరి సతీష్, స్మితా కోటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మహిళలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమా**



మహిళలకు పసుపు,బొట్టు అందిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమా

బేగంపేట ఆగస్టు 29,ప్రభాతవార్త : మహిళల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా అన్నారు.రామ్ గోపాల్‌పేట డివిజన్ లోని ఆవుల మంద బస్తీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక మహిళలతో కోట నీలిమా మంగళవారం సమావేశం నిర్వహించారు.వారికి పసుపు,బొట్టు అందజేసారు. అనంతరం పాదయాత్ర నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.ఈ సందర్భగా కోట నీలిమా మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన చిన్నారులు డ్రైనేజీ వ్యవస్థను తప్పించుకుని తిరిగి వస్తారన్న నమ్మకం మహానగరంలో లేదని విమర్శించారు.



బన్సీలాల్‌పేట్‌లో భారత్ సేవా ఆశ్రమ్ సంఘ్, ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న స్వామీ మునీశ్వరానంద, దేబాశిష్ చటోపాధ్యాయ,స్వామి వెంకటేశ్వరావునంద


**DOCUMENT MISSING**

I, **Ravi Kumar Tanelanka**, S/o. **T. Nageswara Rao**, lost my Indian Passport bearing No.B3406616, has lost it near chitra layout, LB Nagar, when I took the same for taking Xerox copies on July 28th 2023 around 5pm. If anybody is in possession of the original passport they are requested to handover the same to the below address.

**Ravi Kumar Tanelanka**
Flat No. C3-507,
Indu aranya pallavi, Bandlaguda
Hyderabad - 500068
**Cell : 9440483856**

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ :: సర్కిల్-2, ఉప్పల్ GHMC

నిట్ సం: టెండర్ నోటీస్ నిట్ సం.10/E/HD/UPL/GHMC/2023-24, తేది: 28.08.2023. పని పేరు: 9 పనుల కొరకు "GHMC, ఉప్పల్ సర్కిల్-2, హబ్సిగూడ, వార్డ్ సం.8లో కామాక్షిపురం 4వ సందు మరియు సందు 1 మరియు సందు 2 మరియు ఇం.నం.3-16-108/4/65/1 నుండి శ్రీ దుర్గ కిరాణా స్టోర్స్, కామాక్షిపురంకు VDCC చే CC రోడ్ వేయుట" "GHMC ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ వార్డ్ నం.7లో ధర్మపురి కాలనీలో పాడైన CC రోడ్‌లకు మరమ్మతులు". అంచనా మొత్తం: రూ.241.60 లక్షలు. బిడ్స్ స్వీకరణలకు చివరి తేదీ, సమయం: 06.09.2023 మ.03.30 గం. వద్ద. అధికారి పేరు, చిరునామా: శ్రీ ఎల్.నాగేందర్, EE, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్, డివిజన్ సం.2, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.5948-PP/CL/Advt/1/2023-24, తేది: 29.08.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, GHMC

**PUBLIC NOTICE**

My Client B. MADHU KUMARI W/o. M. Sudesh Kumar, R/o. H.No. 18-7-755 Gowlipura Bandlaguda, Falaknuma, Hyderabad. TS has entered into an Agreement of Sale to Purchase the plot No. 8 admeasuring 130 Square yards out of 5031 Sq.yards out of Premises No. 18-3-649 and 18-3-649/1, situated at Lal Darwaza Hyderabad, TS. From 1) Guvvala Kiran Kumar S/o Guvvala Krishna, R/o 18-5-36, Laldarwaza, Hyderabad. 2) Minumula Kishore Kumar s/o Late Minumula Hari Ram, R/o 18-7-599/18/ A.V.V.Nagar Uppuguda, Falaknuma, Hyderabad- TS and has paid the earnest amount, if any person has got any objection to the transaction or any right, title and interest, may contact with me with all the documents within (10) days from the date of this publication, failing which my client will complete the transaction, thereafter any objection from anybody will not be entertained.

**B. SATISH KUMAR**
Advocate
3-1-212, Nimboli Adda,
Kachiguda, Hyderabad-27
Cell: 9849132748.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD**
**IA No.481 of 2023 IN O.S.NO.1937 OF 2019**

BETWEEN:
**M/s. Manjira Finance Pvt. Ltd.,** (Formerly known as Manjira Finance Ltd.) # 1-2-597/2, BarafBagh Colony, Domalguda, Hyderabad - 500 029. **...PLAINTIFF**

AND

**1. Sri. M. Janardhan,** S/o. Sri Late. M. Krishnaiah , Occ: Business, R/o. Survey No.70/A, Flat No. 209, JVR Vaishnavi Towers, Back of OM Books, Near Suchitra 'X' Road, Hyderabad-500055.
**2. Smt. M. Rani,** W/o. Sri. M. Janardhan, Occ: Business. R/o. Survey No. 70/A, Flat No.209, JVR Vaishnavi Towers, Back of OM Books, Near Suchitra 'X' Road, Hyderabad-500055. **....DEFENDANTS**

Please take notice that our client M/s.Manjira Finance Pvt Ltd., has filed a suit for recovery of Rs.2,98,518, Vide OS No.1937 of 2019 and our client filed a petition for filing of documents with the permission of the Court in IA.No.481 of 2023 on the file of The Hon'ble X Jr.Civil Judge, City Civil Court, At: Hyderabad. The said IA.481 of 2023 is posted for your appearance on 18-09-2023 at 10:30 am otherwise the matter will be decided as per law.

// By Order of the court //
**Sd/- B. Janaki Ramulu @ JK**
**Advocate**
#3-5-873, Ag-23, Ground Floor, A Block, Mathrusree Apartment, Hydurguda, Basheerbagh, Hyderabad, Hyderabad- 500029

**PUBLIC NOTICE**

All General Public is here by informed that my client **Smt. Urmi Sen,** W/o. Maidem Krishna Chaitanya lost her link sale deed in respect of the part and parcel of the bit/piece of residential land marked as OL-3, admeasuring 1215 Sq.yrds., or 1015.86 Sq.Mtrs., in survey Nos.50 & 51/Part, situated in the middle of Divyanagar Layout covered by four sides road situated at Kachwanisingaram Village & GP, Ghatkesar Mandal, Medchal-Malkajgiri district while taking Xerox copies. The link document bearing No. 4051/2005 and further states that she is willing to create charge viz, housing loan on the said property from the State Bank of India, Narayanaguda Branch, Branch Code-3086. If anyone having any objection or interest in above property, may contact below given contact number within 15 days.

**SMT. A.UMA RANI**
**Advocate**
R/o H.No.10-3-3/13/3,
East Marredpally,
Secunderabad-26.
**Mobile No. 9866308726**
**Smt. Urmi Sen**
**Cell No. 9390861126**

**IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.NO. 338 OF 2019**

BETWEEN:
**M/s ICICI BANK LIMITED**
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep by its Debt Manager G.P.A. holder
Mr. Yogesh Pepriya S/o. Late P.J. Laxmi Narayan Aged about: 38 years, Occ: Manager, R/o: Hyderabad **...PLAINTIFF**

AND

**Raj Gopal Chintachettu**
To
**Raj Gopal Chintachettu,**
S/o. Govindu chintachetu
Aged about : 33 years, Occ: Private Employee, R/o: Flat No. 401 Gs Complex Kapil Nagar, Hydershakote, Kapila Nagar, Hyderabad-5000 91 **...DEFENDANT**

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **08-09-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
**Sd/- G. KALYAN CHAKRAVARTHY**
**ADVOCATE**
#H.No.6-3-1099/ 14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

**IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.NO. 1051 OF 2018**

BETWEEN:
**M/s ICICI Bank Limited**
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep., by its Collection Manager & G.P.A Holder,
Sri Sundeep A, S/o.Manik Prabhu
Aged: 38 years, Occ: Collection Manager, R/o. Hyderabad **...PLAINTIFF**

AND

**Jessica Lazarus**
To
**Jessica Lazarus**
S/D/O. Lazarus
Aged about: 31 years, Occ: Private Employee R/o: #11-03-664/238/A/75 Parsigutta, Hyderabad 500061 **...DEFENDANT**

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **20-09-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
**Sd/- G. KALYAN CHAKRAVARTHY**
**ADVOCATE**
#H.No.6-3-1099/ 14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

## మంచినీటి సమస్య ఉండదు : మంత్రి సబిత


అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ముందు చూపుతోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, రాబోయే 50 ఏళ్ల వరకు నగరానికి మంచినీటి సమస్య ఉండదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్, ఎస్‌బిఐ కాలనీలలో మంగళవారం రూ. 2కోట్లవ్యయంతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరానికి మంచి నీటి సమస్య లేకుండా కృష్ణా, గోదావరి జలాలను తీసుకువచ్చి ఇంటింటికి మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. టెండర్ పూర్తయిన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఎస్‌బిఐ కాలనీలోని పార్కు, భగత్‌సింగ్‌నగర్ లో మహిళాభవన పనులు ఆలస్యమయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రూ. 6కోట్ల నిధులతో విజయపురి కాలనీలో ఎస్ఎన్‌డిపి పనులను ప్రారంభించామని, పనులు పూర్తయితే వరద ముంపు సమస్య తొలగిపోతుందన్నారు. కెసిఆర్ సూచనలతో మంత్రి కేటీఆర్ ప్రతి డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ అభినందిస్తున్నారని తెలిపారు. పండ్ల మార్కెట్ ఆవరణలో దాదాపు రూ.1200 కోట్లతో నిర్మిస్తున్న టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయితే పేదలందరికీ ఉచితంగా వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవిందశర్మ, నాయకులు పెండ్యాల నగేష్, పారుపల్లి దయాకర్‌రెడ్డి, శ్యాంగుప్తా, ఎస్‌కె మహమ్మద్, కొండ్రు శ్రీనివాస్ జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మీనగర్‌కాలనీ సంఘం అధ్యక్షుడు వాయుకుమార్, శ్రీధర్ యాదవ్, మహేష్‌యాదవ్, రామకృష్ణయాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి : చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి


సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ అనురాధ, కౌన్సిల్ సభ్యులు

**తుర్కయాంజల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించిన మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అత్యవసర సమస్యగా ఉన్న వీధిలైట్లు, నీటి సమస్యను అధిగమించడానికి కృషి చేస్తామన్నారు. 25 అంశాలను కౌన్సిల్ ఆమోదించినట్లు తెలిపారు. పారిశుద్ధ్య విభాగ సిబ్బందికి రూ. వెయ్యి రూపాయల పెరుగుదల, తైబజార్ రద్దు, వివిధ వార్డులలో పని మార్పులు, వార్డు నిర్వహణ, కొత్త పురపాలక సంఘానికి నిధులు కేటాయింపు, బర్తన్ బ్యాంకులఏర్పాటు, వీధిలైట్ల కొనుగోలు, అత్యవసర పారిశుద్ధ్యనిమిత్తం కొత్త వాహనాలకు డ్రైవర్లకు నియమించుట, గణేష్ నిమజ్జనాలకు ఏర్పాట్లు, హరితహారంపై చర్చ జరిగినట్లు తెలిపారు. మాసబ్ చెరువు పరిరక్షణకు సహకరించాలన్నారు. సమావేశంలో కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, వైస్ చైర్‌పర్సన్ హరితధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, పుర ఇంజనీరింగ్ అధికారులు, సత్యనారాయణ, గుణాకర్, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సహకరించాలి : ఇంద్రయ్య

**కుషాయిగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త :** కాలనీ అభివృద్ధికి కార్యవర్గానికి ప్రజలంతా సహకరించాలని బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాప్రాడివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ జి.ఇంద్రయ్య పేర్కొన్నారు. కాప్రా డివిజన్ కెసిఆర్ మల్లికార్జుననగర్ కాలనీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాసంశెట్టి రాంబాబు, ఉపాధ్యక్షులు మామిడిపల్లి రాంబాబు, ప్రధానకార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి సంయుక్తకార్యదర్శి మామిడి పరశురాం, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, చాగంటి బోశయ్య, శ్రీనివాస్, ప్రవీణ్‌చారి, జాసిమ్, భాషాభాయ్, కృష్ణనాయక్, కార్యవర్గ సభ్యులు సమ్మక్క, లలిత, కవిత, ఎల్లమ్మ, కేతమ్మ తదితరులు ఎన్నికయ్యారు.

## విస్తృతంగా సేవ కార్యక్రమాలు : హసీనా ట్రస్ట్


బాధితుడికి మందుల్ని అందజేస్తున్న షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ సాజిదా

**మలక్‌పేట, ఆగస్టు 29 ప్రభాత వార్త :** విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హసినా వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ సాజిదా, అయేష ఖాదర్‌లు తెలిపారు. మలక్‌పేటలోని ట్రస్టు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత మహిళలకు నెల వారికి సరిపడ మందుల కిట్టును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తమ ట్రస్ట్ ద్వారా అండగా నిలుస్తామన్నారు. పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులు చెల్లించడం, ఉచిత వివాహాలతో పాటు, రేషన్, బట్టలు ఇవ్వడం వంటి తదితర సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి తమ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

## దశలవారిగా అభివృద్ధి పనులు : శ్రీవాణి


రామంతాపూర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావ్ తదితరులు

**రామంతాపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కామాక్షిపురంకాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం శ్రీవాణి మాట్లాడుతూ అసెంబ్లీఎన్నికలు సమీపిస్తుండడంతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, డివిజన్‌అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. డివిజన్‌లో 98శాతం పనులు పూర్తిచేశామని, కాంగ్రెస్ హయాంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. డివిజన్ అభివృద్ధి గురించి బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, తుమ్మల రవి, పలుగుల అంజయ్య, లింగం, పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల ద్వంద్వ వైఖరి : సీపీఐ


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

**హయత్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** అక్రమ నిర్మాణాల విషయంలో పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని సీపీఐ రంగారెడ్డిజిల్లా కమిటీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యులు యాదిరెడ్డిలు మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారుల సహకారంతో అక్రమార్కులు ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిరిస్తున్న భారీషెడ్లు, కమర్షియల్ కాంప్లెక్సులపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న అవినీతికి నిదర్శనమన్నారు. పేదోళ్ల 60గజాల్లో ఇంటిని నిర్మించుకుంటే ఉన్న నిబంధనలు పెద్దోళ్లకు వర్తించవా అని ప్రశ్నించారు. 19వవార్డులో 7ఎకరాలలో అక్రమంగా టైల్స్ గోదాములు నిర్మించారని దానిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు దానికి ఇంటి నెంబరు ఇవ్వడం, టాక్స్ వేయడం ఏమిటన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో కుమ్మక్కైన నిర్మాణదారులు ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. భూదానభూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు తాగునీరు, టాయిలెట్ల సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కమిషనర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఉన్నతాధికారులతో మాట్లాడి సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని, అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, నాయకులు వేణుగోపాలచారి, నర్సింహ, యాదగిరి, సక్రునాయక్, సైదులు, దేవమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

## పేదలకు అండగా షాది ముబారక్ : బలాల


లబ్ధిదారులకు షాది ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** షాది ముబారక్ ఎమ్మెల్యే పేద మహిళలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బలాల పేర్కొన్నారు. భరత్‌నగర్, ఉస్మాన్‌పూర్, కట్టెలగూడ, అజాంపుర, చంచల్‌గూడ తదితర ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు రూ. 11 లక్షల ఒక వెయ్యి 276 విలువగల 11 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ మండల తహసీల్దార్ నిహారిక, డిప్యూటీ తహసిల్దార్ మహ్మద్ ఆసిఫ్ ఖాన్, మహ్మద్ రిజ్వాన్లతో పాటు లబ్ధిదారులు పేర్కొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయని కెసిఆర్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాలమేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కందుకూరు ఆర్డీవోకు టిఆర్ఎస్ ప్రభుత్వ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని నిరసిస్తూ కందుకూరు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి హామీలతో కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్‌గాంధీ, యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మురళీధర్‌రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబాయ్, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కృష్ణవేణిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్, విజయనేత, బిక్షపతి, గిరియాదవ్, పంగా గౌతమ్, మల్లేష్, బేగా రవి, శ్రీనివాస్ కశ్యప్, ఖాదర్, మహేష్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్‌గూడ చెరువులో గణపతి నిమజ్జన పనులను పర్యవేక్షిస్తున్న డీసి, కార్పొరేటర్


డీసితో కలసి నిమజ్జన పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్ తదితరులు

**నేరెడ్‌మెట్, ఆగస్టు 29 ప్రభాత వార్త :** సఫిల్‌గూడ చెరువులో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ఏర్పాట్లను మల్కాజిగిరి డి.సి కలసి పర్యటించినట్లు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఓల్డ్‌నేరెడ్‌మెట్, భగత్‌సింగ్, సఫిల్‌గూడ, కృపా కాంప్లెక్స్ తదితర కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని డిసిని కోరినట్లు తెలిపారు. సఫిల్‌గూడ చెరువులో రూ. 52లక్షలతో చేపడుతున్న నిమజ్జన పనులను పరిశీలించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఇ మహేష్, ఏఇ దీపక్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి : ఆకుల

**ఎల్.బి.నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** అర్హులందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా సివిల్ సప్లై డిసిఎస్‌ఓ రాథోడ్‌ను కార్పొరేటర్ మంగళవారం కలిసి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9యేళ్ల నుండి అర్హులైన వాళ్లకు కొత్త రేషన్‌కార్డ్స్ మంజూరుచేయలేదని, పాత రేషన్ కార్డ్స్‌లో మిగతా కుటుంబ సభ్యుల పేర్లను కలపలేదన్నారు. రేషన్‌కార్డు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రజా సంక్షేమ పథకాలు పొందలేకపోయారని అర్హులైన వాళ్లకు రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## టిటిడి డైరెక్టర్ గడ్డం సీతారెడ్డికి సన్మానం

**సరూర్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి సతీమణి గడ్డం సీతారెడ్డికి మీర్‌పేట్‌కు చెందిన మాజీ ఎంపిటిసిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మాజీఎంపిటిసి చలువాది రాజేష్, దేరంగుల యాదయ్య, బొబ్బిలి కిరణ్‌గౌడ్‌తోపాటు జాగృతి నాయకురాలు లావణ్య గౌడ్, దేరంగుల మల్లేష్ తదితరులు ఎంపి రంజిత్‌రెడ్డి, సీతారెడ్డిలకు అభినందనలు తెలిపి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారెడ్డికి టిటిపి డైరెక్టర్ పదవిని ఇవ్వడం హర్షణీయమన్నారు.

## పోలీసు బాధిత గిరిజన మహిళకు కాంగ్రెస్ రూ.4 లక్షల ఆర్థిక సాయం


రూ.4 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న వి.హనుమంతరావు తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఎల్బినగర్ పోలీసుల దాష్టీకానికి తీవ్రంగా గాయపడిన గిరిజనమహిళ వాస్లావత్ లక్ష్మికుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలిచింది. ఈ మేరకు రూ.4 లక్షలను లక్ష్మి కుటుంబానికి అందజేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు రూ.లక్ష, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి రూ.50 వేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి రూ.లక్ష, కొత్త మనోహర్‌రెడ్డి రూ.50 వేలు, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి రూ.50వేలు,కందుకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణనాయక్ రూ.50 వేలు కలిపి మొత్తం రూ.4 లక్షలను ఆర్థిక సాయంగా అందించారు. మంగళవారం అల్మాస్‌గూడలోని శ్రీహిల్స్‌లో ఉంటున్న లక్ష్మి నివాసానికి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయానికి సంబంధించిన మొత్తాన్ని బాధితురాలి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గిరిజన మహిళను చిత్రహింసలకు పోలీసులు గురిచేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, నాయకులు సామిడి గోపాల్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, అమృతా నాయుడు, రామిడి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగరు : మంత్రి సబితారెడ్డి


ఆజాద్ యూత్ సభ్యులకు కండువాలు వేస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రతిపక్షాల ప్రలోభాలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు లొంగరని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీకి చెందిన ఆజాద్ యూత్ కమిటీ సభ్యులు మంగళవారం తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జిల్లెలగూడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జల్‌పల్లి మాజీఎంపిటిసి దూడ శ్రీనివాస్‌గౌడ్, యాంజాల అర్జున్‌ల ఆధ్వర్యం లో వారు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి బిఆర్ఎస్ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు న్నామనీ వారిని ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వారు పార్టీ వీడరని స్పష్టం చేశారు. తిరిగి బిఆర్ఎస్‌లో చేరిన ఆజాద్ యూత్ సభ్యులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధిని మరువలేక తిరిగి పార్టీలోకి వచ్చామని వెల్లడించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చాలి

**సరూర్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం కెసిఆర్ నెరవేర్చాలని మహేశ్వరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర టిడిపి ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం బాలాపూర్ ఎమ్మార్వో, కందుకూరు ఆర్డీఓ కార్యాలయాలముందు ప్రదర్శనలు నిర్వహించి అనంతరం అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజ్, నరేష్, కృష్ణ యాదవ్, సవేందర్ చౌహాన్, కొమరేష్, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**హయత్‌నగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెలుగు భాషలో సంభాషించు... పర భాష జ్ఞానాన్ని సంపాదించు అన్న నానుడిని అనుసరించి విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. జోత్స్నప్రభ అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మంగళవారం కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషాదినోత్సవంలో ఆమె తెలుగుభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యాభ్యాసం, ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించి ఇతర భాషల వాడకం ఎంత అవసరమైనా కొంత సమయమైనా తెలుగులో మాట్లా డాలని సూచించారు. ఎంతో మంది కవులు, కళాకారులు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని వారినుంచి కొంతైనా నేర్చుకోవాలన్నారు.

**చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి...** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని హయత్‌నగర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ అన్నారు. మేజర్ ద్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్ క్లబ్ ఎల్.బి.నగర్ ప్రతినిధులు హరినాథ్, చంద్రశేఖర్, పెండ్యాల విజయకుమార్ మాట్లాడుతూ మేజర్ ద్యాన్‌చంద్ స్పూర్తితో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఆయావిభాగాలలో రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులు సన్నీయాదవ్, శివకిషోర్‌గౌడ్, శేఖర్, మీనలను అభినందించారు. కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందించారు. గిన్నిస్ రికార్డు సాధించిన కళాశాల అధ్యాపకురాలు డా.జహెదాబేగంను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా శ్రవణ్


భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు శ్రవణ్‌ను సత్కరిస్తున్న సమితి నేతలు

**ఉప్పల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్‌గా నామ శ్రవణ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉత్సవ సమితి నేతలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లో వినాయకచవితి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉత్సవాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఉత్సవ సమితి నేతలు, అధికారులను సమన్వయం చేస్తూ ఉత్సవాలు జయప్రదం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ రేవల్లి రాజు, కో కన్వీనర్ మార్నేని పణీందర్, సలహాదారులు గొరిగె కృష్ణ, శామీర్‌పేట ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్, బి.రమేష్‌గౌడ్, రావుల బాలకృష్ణగౌడ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, బోరంపేట మురళీ, సింగారం కార్తీక్, గొరిగె వెంకటేష్, పలువురు ఉత్సవ సమితి నేతలు పాల్గొన్నారు.

## స్కై ఫ్లైఓవర్ పనుల్లో వేగం పెంచండి: ఎమ్మెల్యే


ఫ్లై ఓవర్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** సాగర్ రింగు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంగళవారం లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాను సిగ్నల్ ఫ్రీ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎల్బీనగర్ జంక్షన్‌వద్ద కుడి,ఎడమ ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, నాగోలుజంక్షన్ ఫ్లైఓవర్, కామినేనివద్ద రెండు వైపులా ఫ్లైఓవర్లు, చింతలకుంట వద్ద అండర్‌పాస్, బైరామల్‌గూడ అలేఖ్యటవర్స్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగిందన్నారు. అలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ పాలనను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్‌ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే మంచిరెడ్డి


లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

**తుర్కయాంజల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తుర్కయాంజల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామానికి చెందిన వారికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసారు. లబ్దిదారులు సామల యూసుఫ్‌రెడ్డి, పల్లపు మహేశ్వరి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధినుండి రూ 70 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సిద్ధాల జ్యోతిజంగయ్య, నాయకులు కొండ్రు మల్లేష్, కందాల బలదేవరెడ్డి, బుద్ధ విజయ్‌బాబు, పల్లపు ఆంజనేయులు, పసుల దేవేందర్, కుమార్, పల్లపు యాదగిరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : లచ్చిరెడ్డి


డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** బియన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్1లో జరుగుతున్న డ్రైనేజీ పనులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వాటర్ వర్క్స్ డిజిఎం రాజగోపాల్, మేనేజర్ భవ్య రెడ్డిలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపురికాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, సభ్యులు విష్ణువర్ధన్, సాయిరాం, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కామేష్, పవన్‌రెడ్డి, అనిరుద్, గోపాల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం


డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

**మలక్‌పేట, ఆగస్టు 29 ప్రభాత వార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తుందని మలక్‌పేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు విజయ్‌రాతి విమర్శించారు. టి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు విజయ్‌రాతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు కలిసి అంబర్‌పేట్, సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాటలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఉప్పల అన్నపూర్ణ, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షులు దీపక్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఉచిత కళ్యాణ పరిచయ వేదికలు ఎంతో ఉపయోగపడతాయి : రవీంద్రాచారి


విశ్వకర్మ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్న దృశ్యం

**కుషాయిగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ఆర్థిక స్తోమత లేని నిరుపేద మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వివాహ పరిచయ వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్వకర్మ ఫౌండేషన్ ఛైర్మన్ అడ్లూరి రవీంద్రాచారి పేర్కొన్నారు. రవీంద్రచారి ఆధ్వర్యంలో జీఆర్ఎస్ఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ఉచిత వివాహ పరిచయ వేదికను మహిళా వేద పాఠశాల వ్యవస్థాపక అధ్యాపకురాలు డాక్టర్ సవితాదేవి ముఖ్యఅతిథిగా హాజరై తన వేద శిష్య బృందంతో వేద మంత్రోచ్చరణలతో విశ్వకర్మ భగవంతుని చిత్రపటానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. వేద విద్యార్థులు ప్రదర్శించిన యోగ ఆసనాలు అందరిని ఆనందింపజేశాయి. అనేక జంటలను ఒకటి చేస్తున్న రవీంద్రచారి సేవలను సవితాదేవి కొనియాడారు. జంటలను ఏకం చేస్తూ పుణ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వకర్మ జాతీయులకు అన్నవితరణకార్యక్రమానికి సహకరించిన గురుమంచి వెంకటేష్ చారి, గురుమంచి వేణుగోపాల్, అశోక్‌చారి, సురేష్‌చారి మహారాజా, చింతోజు దామోదరచారి, కలకొండ బిక్షపతిచారి, మండ సురేష్‌చారి, వడ్లోజు జ్యోతిర్మయాచారి, అందోజు రామాచారిలకు కృతజ్ఞతలు తెలిపారు.